క్లుప్తంగా

ఉపాధ్యాయులకు అండగా పీఆర్టీయూ



కేసముద్రం: ప్రతీ ఉపాధ్యాయుడికి పీఆర్టీయూ అండగా నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భీరం జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీధర్, రాపోలు యాకయ్య, సూరం భాస్కర్ రెడ్డి, భాస్కర్, రఫీ పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన ఉండాలి

నెహ్రూసెంటర్: క్షయవ్యాధిపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బెస్తబజార్, రెడ్యానాయక్ కాలనీల్లోని ప్రజలకు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెస్తబజార్ సబ్‌సెంటర్ పరిధిలో 51మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం కోసం శాంపిల్స్ సేకరించామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి, ఏఎస్‌ఎంలు విజయకుమారి, సుమలత, హెల్త్ అసిస్టెంట్ శ్రీహరి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రికి వినతి



బయ్యారం: బయ్యారంలోని సీఎంసీ స్థలాన్ని గ్రామానికి ఇప్పించాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

దంతాలపల్లి: వచ్చే నెల 10న దంతాలపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే మహబూబాబాద్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య తెలిపాడు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు పని భద్రత, కనీస వేతనం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మండల కార్యదర్శి వెంకన్న, వీరన్న, కృష్ణ, రమేష్, విష్ణు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

డోర్నకల్: కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ బి.రాజేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని తొడేళ్లగూడెం గ్రామానికి చెందిన బొడ్డు శంకరయ్య తన మనవరాలిని కిరాణ దుకాణానికి పంపి సరుకులు తెప్పించుకున్నాడు. కొన్ని సరుకులు వాపస్ ఇచ్చేందుకు శంకరయ్య దుకాణానికి వెళ్లగా దుకాణ యజమాని షేక్ సిరాజ్ సరుకులు తీసుకునేందుకు నిరాకరించి, కులం పేరుతో దూషించాడని పేర్కొన్నారు. శంకరయ్య ఫిర్యాదు మేరకు సిరాజ్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి



మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డు పరిధిలోని గాంధీపురంలో శుక్రవారం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సీడీఎఫ్ నిధుల నుంచి రూ.5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి, కన్నా, వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

గార్ల: ఈనెల 25న గార్లలో నిర్వహించే విశ్వసమాజం అవగాహన సదస్సు కరపత్రాలను విశ్వసమాజం వ్యవస్థాపకుడు జంపాల విశ్వ శుక్రవారం గార్లలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్ జాదవ్, నాగేశ్వరరావు, సుందర్, మురళీ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



మహబూబాబాద్ రూరల్: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



గార్ల: కొత్తపోచారం పాఠశాలలో..

గార్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు బాదావత్ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం భోజన విరామ సమయంలో కొత్తపోచారంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హీరాలాల్, హచ్యా, శిల్వరాజ్, లాల్‌సింగ్, రవి, నరేష్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి జెడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయ బృందం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నట్టి రవి, సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు హరినాయక్, ఉపాధ్యాయులు రవికుమార్, ఉమ, ప్రభాకర్, కృష్ణ, రాధిక, శ్రీనివాస్, శ్రీలత పాల్గొన్నారు.

డోర్నకల్: రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.వివేక్ కోరారు. శుక్రవారం మండలంలో నిర్వహించిన యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వివేక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత నాలుగు రాష్ట్రాల్లో రద్దు చేసిన విధంగా సీఎం రేవంత్‌రెడ్డి సీపీఎస్ రద్దు హామీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, నాయకులు సోమన బోయిన శ్రీనివాస్, సాహెబ్అలీ పాల్గొన్నారు.

మరిపెడ: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు రాష్ట్రాల్లో రద్దు చేసిందన్నారు. మన రాష్ట్రంలో కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం అర్జున్, ఉపాధ్యాయులు మంగీలాల్, కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మీ, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.



మరిపెడలో..

సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి



మాట్లాడుతున్న కవిత

నెల్లికుదురు: సమానపనికి సమాన వేతనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన సమస్యల సేకరణ సందర్భంగా శుక్రవారం స్థానిక కేజీబీవీని సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేజీబీవీ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. విద్యాలయాల్లోని సిబ్బంది తక్కువ వేతనాలతో పని చేస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. గురుకుల ఉపాధ్యాయులతో సమానంగా కేజీబీవీ ఉపాధ్యాయులకు వేతనం అందించాలన్నారు. కార్యక్రమయంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్, మధుసూదన్, సలీం, వెంకటేశ్వర్లు, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



పెద్దవంగర: రాకెట్ నమూనాను వివరిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవంగర: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందిచుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలి మండల నోడల్ అధికారి బుదారపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్పేస్ సైన్స్ అను శీర్షికపై పోస్టర్ మేకింగ్‌పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.

అంతరిక్ష విజ్ఞానం పెంపొందించుకోవాలి

తొర్రూరు: విద్యార్థులు అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జెల్ల లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి, వందన, జ్యోతి, యాకస్వామి, రేణుకాదేవి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదే



మాట్లాడుతున్న నాయకులు

నెహ్రూసెంటర్: జనాభా నిష్పత్తి ప్రకారమే తమ వాటా అడుగుతున్నామని, వర్గీకరణ పోరాటంలో న్యాయముందని అందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పే నిదర్శనమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేశ్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పోలెపాక ఎల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తున్న పార్టీలు, ప్రజాసంఘాలకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీను, రవి, భిక్షపతి, రజియా, సుమిత్ర, సంజీవ, సోమయ్య పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



రోడ్డు పక్కన మురుగు

డోర్నకల్: మండలంలోని శాంతినగర్‌లోని నిర్మలా స్కూల్ మార్గంలో రోడ్డు పక్కన కాలువలో మట్టి, చెత్త పేరుకుపోయి మురుగు నీరు నిల్వడంతో దోమలు, దుర్గంధంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపైకి బురదనీరు వస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
నరేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్
ఫోన్‌నంబర్ : 93901 21800

కాలనీలో సమస్యలపై ఆందోళన



ఆందోళన చేస్తున్న నాయకులు, కాలనీవాసులు

గార్ల: పొట్టకూటి కోసం సంచార జీవితం గడుపుతున్న బుడిగ జంగాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెళ్లగూడెం గ్రామంలో బుడిగ జంగాల కాలనీలో పలు సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విషజ్వరాల ప్రభావం అధికంగా ఉన్న తరుణంలో దోమల మందు ఫాగింగ్ చేయాలని, కాలనీలో రోడ్లన్నీ బురదమయంతో ఉన్నాయని, తక్షణమే కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణలో బుడిగ జంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు హరినాయక్, ప్రవీణ్, సాయిరాం, సమ్మయ్య, వీరన్న, వెంకటేష్, లక్ష్మయ్య, రమేష్, కోటయ్య, కొండయ్య, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సీఐ సర్వయ్య

కేసముద్రం: చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో కేసముద్రం పోలీసుల ఆధ్వర్యంలో పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థినులకు ఎలాంటి ఆపద వచ్చినా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. సైబర్ క్రైంపై తల్లిదండ్రులకు పిల్లలు అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యాన్ని ఎంచుకుని చదివితే ఉన్నతస్థాయికి ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో ఎస్సై మురళీధర్‌రాజు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసే వరకు పోరాడుతాం..

పెద్దవంగర: కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసేంత వరకు పోరాడుతామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరిరావు, సుధీర్, వెంకన్న, సమ్మయ్య, వెంకట్రామయ్య, రఘు పాల్గొన్నారు.

యువత పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న సరిత

గార్ల: ఫాసిస్ట్ ప్రమాదం పరిణామ దశ నుంచి పరిపాలన దశకు చేరుకుందని, అది ఫాసిస్ట్ రాజ్యంగా ఏర్పడక ముందే యువత ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవాలని తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ సరిత పిలుపునిచ్చారు. శుక్రవారం గార్లలోని అంబేడ్కర్ భవనంలో జరిగిన పీవైఎల్ రాష్ట్ర రాజకీయ ముగింపు శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం నియంతృత్వంగా ఫాసిస్ట్ విధానాలను అనుసరిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఫాసిస్ట్ రాజ్యంగా ఏర్పడక ముందే యువత గుర్తించి పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె కోరారు. శిక్షణ తరగతుల్లో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జేవీ చలపతిరావు, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు వనమాల సత్యం, రమేష్, రవి, పాపయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలల తనిఖీ

మహబూబాబాద్ రూరల్: పాఠశాలల్లో ఎఫ్‌ఎల్‌ఎన్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ప్రకారం అన్ని పాఠశాలల్లో బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని పర్వతగిరి జెడ్పీహెచ్‌ఎస్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మందుల శ్రీరాములు సూచించారు. కాంప్లెక్స్ పరిధిలోని మల్యాల ఎంపీయూపీఎస్, అయోధ్య, ముడుపుగల్ ఎంపీపీఎస్ పాఠశాలలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. హెచ్‌ఎంలు చీనానాయక్, ఉప్పలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారిని సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్: గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బి.రమేష్ డిమాండ్ చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సహకరిస్తున్నారన్నారు. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బీమానాయక్, హత్తిరాం, మంగీలాల్ పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



పెద్దవంగర: బిజ్జాల కిరణ్–సుష్మ దంపతుల కుమార్తె రీతిక జన్మదిన సందర్భంగా శుక్రవారం మండలంలోని రామచంద్రుతండా, బంగారుచెలిమితండా, కిష్టుతండాల్లోని ప్రాథమిక పాఠశాల్లోని విద్యార్థులకు రూ.8 విలువ చేసే 70మంది విద్యార్థులకు సేవా తరుణి ఆధ్వర్యంలో విద్యా సామగ్రితోపాటు వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా తరుణి ప్రెసిడెంట్ మాదవ పెద్ది వాణి, శైలజ, సబిత, హెచ్‌ఎంలు సతీష్, దయాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కేసముద్రం: మూడు విడతల్లో రూ.2లక్షల రుణమాఫీ కాని రైతులంతా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏఓ వెంకన్న తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో రుణమాఫీ కాని పలువురు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

పరీక్షప్యాడ్ల అందజేత

దంతాలపల్లి: మండలంలోని కమ్మరికుంట్ల గ్రామానికి చెందిన యమున, వెంకన్నల దంపతుల కుమారుడు వరణ్ సందేశ్ జ్ఞాపకార్థం శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

వర్గీకరణను వ్యతిరేకించడం సరికాదు

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును పలువురు వ్యతిరేకించడం సరికాదని ఎమ్మార్పీఎస్ మండల బాధ్యుడు మంద యాకమల్లు మాదిగ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బందు వెంకన్న, సనికినేని కుమారస్వామి, బందు సంజీవ, చెడుపల్లి మల్లేశ్ పాల్గొన్నారు.

పూజారిని తొలగించాలని తీర్మానం

కురవి: సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలో ధూపదీప నైవేద్యాల కింద విధులు నిర్వహిస్తున్న పూజారి భిక్షపతిని తొలగించాలని గ్రామస్తులు శుక్రవారం తీర్మానించారు. ఈ మధ్య కాలంలో ఆయన విధులకు సరిగా రావడంలేదని, ఆయన స్థానంలో వేరే పూజారిని నియమించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణి, కాలం ప్రభాకర్‌రెడ్డి, నూకల రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

30న 'చలో హైదరాబాద్'

నెల్లికుదురు: రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ, కళాశాలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. స్థానిక కేజీబీవీలోని సిబ్బందితో కలిసి శుక్రవారం ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు.

నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

పెద్దవంగర: నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగర కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సభ్యులతో చలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి షరీఫ్, పద్మ, సుమలత, లక్ష్మీ, వెంకటమ్మ, సుమతి, లత పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన కారు.. తప్పిన ప్రమాదం



గంగారం: నర్సంపేట–ఇల్లెందు ప్రధాన రహదారిలోని గంగారం మండలంలో నర్సంపేట నుంచి ఇల్లెందుకు వెళ్తున్న కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

వృద్ధుడి అదృశ్యం



కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన కుదురుపాక సత్యం(70) అనే వృద్ధుడు అదృశ్యమైనట్లు కురవి ఎస్సై గంద్రాతి సత్యం శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తట్టుపల్లికి చెందిన కుదురుపాక సత్యం అనే వ్యక్తి ఇంట్లో గొడవ పడి ఆరు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. సత్యం కుమారుడు వీరన్న ఫిర్యాదు మేరకు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

రెండు బైక్‌లు ఢీ.. ఒకరి పరిస్థితి విషమం

మరిపెడ రూరల్: రెండు బైక్‌లు పరస్పరం ఢీకొనగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈసంఘటన మరిపెడ మండలం తానంచర్ల శివారు తాళ్లఊకల్ రహదారిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని చింతలగడ్డతండాకు చెందిన ఆంగోతు హేమ్లు బైక్‌పై తానంచర్లకు వెళ్లి తిరిగి వస్తున్నాడు. అదే రహదారిలో తాళ్లఊకల్ గ్రామానికి చెందిన లింగయ్య, మల్లయ్య అనే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై ఎదురుగా వస్తున్నారు. దీంతో రెండు బైక్‌లు పరస్పరం ఢీకొనగా హేమ్లుకు తీవ్రగాయాలయ్యాయి. కాగా, చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ హేమ్లు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

రుణమాఫీపై బీఆర్‌ఎస్ అసత్య ప్రచారాలు



సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్

తొర్రూరు: రుణమాఫీపై బీఆర్‌ఎస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉండి రుణమాఫీ చేయని బీఆర్‌ఎస్ రుణమాఫీ హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, నాయకులు సధాకర్, అచ్చిరెడ్డి, రవీంద్రాచారి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని రాముతండాలో పరీక్షలు చేస్తున్న వైద్యులు



దోర్నకల్: కేజీబీవీలో..

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని రాముతండాలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈమేరకు మెడికల్ ఆఫీసర్ సురేష్ వైద్యసిబ్బందితో కలిసి 47మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.

గూడూరు: ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ యమున అన్నారు. మండలంలోని బొరింగ్‌తండాలో శుక్రవారం అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.

తొర్రూరు రూరల్: మండలంలోని చింతలపెల్లి గ్రామంలో జనవికాస సంస్థ వారి ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ ఆస్పత్రి హనుమకొండ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ వై.రమా, డాక్టర్స్ నిఖిల్, సుభాష్, కృష్ణవేణి, ప్రసన్న, రాజేష్, సంస్థ కోఆర్డినేటర్లు శైలజ, శోభారాణి, కార్యదర్శి అంజనేయులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వైద్యశిబిరం

డోర్నకల్: సీజనల్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో స్థానిక కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కనకదుర్గ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వీరబాబు, హెల్త్ సూపరింటెండంట్ ప్రమీల, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అర్జీల స్వీకరణ

డోర్నకల్: మండలంలోని పలు గ్రామాల రైతువేదిక భవనాల్లో శుక్రవారం రుణమాఫీకి సంబంధించి రైతుల నుంచి వ్యవసాయ శాఖ సిబ్బంది అర్జీలు స్వీకరించారు. రుణమాఫీకి అర్హత కలిగి పలు సాంకేతిక కారణాలతో రుణమాఫీ పొందలేని రైతుల నుంచి అర్జీలు తీసుకున్నారు.

వసతి గృహం పరిశీలన



సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ వివేక్‌రామ్

దంతాలపల్లి: వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీడీఓ వివేక్‌రామ్ అన్నారు. మండలంలో పెద్దముప్పారం గ్రామంలో గల ఎస్సీ బాలుర వసతిగృహంను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. పిల్లలకు అందించే ఆహారం, తాగునీటిలో ఎలాంటి సమస్యలు వచ్చిన క్షమించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్‌పాషా, వసతిగృహం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వేములపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరంను ఎంపీడీఓ పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు.